ప్రకాశం జిల్లా తేది:04.11.2024

కేసును ఛేదించుటలో ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు , గంజాయి మరియు చోరి కేసులలో ముద్దాయిలను అరెస్ట్ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

క్రైమ్ నెంబర్: *Cr. No. 209/2024 U/s 8 (c) r/w 20(b) (ii) (B) of NDPS ACt of Podili P.S*

ముద్దాయిల పేర్లు:

*1)మహేది హుస్సేన్, S/o షాపూర్ హుస్సేన్, 36 సం. ముస్లిం కులము, ధోబి పడ, జాంక్, నూపాడ జిల్లా, ఒడిస్సా స్టేట్. (ఒక చోరి కేసు లో ముద్దాయి)*

*2) షేక్ కృపారావు, తండ్రి హుస్సేన్, 36 సం. దూదేకుల కులము, విజయనగర్ కాలనీ, ఒంగోలు టౌన్. (23 చోరి కేసులలో ముద్దాయి)*

*3)వడిషన వేణుగోపాల్ రెడ్డి, తండ్రి లక్ష్మా రెడ్డి, 25 సం. రామభద్రాపురం గ్రామము, తాళ్లూరు మండలము. (11 చోరి కేసు లలో ముద్దాయి)*

*4) షేక్ తరుణ్, తండ్రి : కన్నన్, 19 సం. ముస్లిం కులము, YS కాలనీ, చీమకుర్తి టౌన్. (2 చోరి కేసు లలో ముద్దాయి)*

*5)ఆవుల బ్రహ్మయ్య, తండ్రి వెంకటేశ్వర్లు, 27 సం. పాముల కులము, ST- కాలనీ, ఎర్రగొండపాలెం మండలము. (ఒక చోరి కేసులో ముద్దాయి)*

*అరెస్ట్ వివరములు: తేది 03.11.2024 న సాయంత్రం 16.30 గంటలకు పొదిలి పట్టణము లోని BSNL వెనుక గల ఫ్లాట్స్ వేసి వున్న ఖాళీ స్థలము వద్ద.*

*రికవరీ చేసిన చోరి సొత్తు:*

*1) 1.350 Kgs గంజాయి,*

*2) సుమారు 303 గ్రాముల బంగారము,*

*3) ఒక మోటార్ సైకిల్, మరియు*

*4) Rs. 6700/- నగదు.*

*స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు:రూ.23,18,900/-*

*నేరము గురించి వివరములు :- ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు గంజాయి మీద ప్రత్యేక నిఘా ఉంచాలనే ఆదేశాల మేరకు, SP గారి స్వీయ పర్యవేక్షణలో దర్శి SDPO బి. లక్ష్మి నారాయణ గారి ఆధ్వర్యంలో పొదిలి CI T.వెంకటేశ్వర్లు గారికి రాబడిన సమాచరాము మేరకు పొదిలి SI మరియు వారి సిబ్బంది కలిసి పొదిలి పట్టణము లోని BSNL ఆఫీస్ వెనుక గల ఫ్లాట్స్ వేసిన ఖాళీ స్థలము వద్దకు వెళ్ళి, అక్కడ వున్న పై ముద్దాయిలను పట్టుకొని, మధ్యవర్తుల సమక్షంలో వారిని విచారించగా వారిలో మహేది హుస్సేన్*

1.350 Kgs గంజాయి తీసుకుని వచ్చి, దానిని పైన తెలిపిన మిగిలిన ముద్దాయిల ద్వారా అమ్మించి సోమ్ముచేసుకుందామనే ఆలోచనతో ఉండగా, CI వారిని పట్టుకుని వారి వద్ద నుండి 1.350 Kgs గంజాయి, మరియు రూ. 6700/- నగదు ను స్వాధీన పరుచుకున్నారు. తదుపరి వారిని విచారించగా, షేక్ కృపారావు మొత్తం 8 దొంగతనం కేసుల్లో నేరం చేసినట్లు ఒప్పుకోగా అతని వద్ద నుండి సుమారు 255 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. తదుపరి వడిషన వేణుగోపాల్ రెడ్డిని విచారించగా అతను మరియు తరుణ్ ఇద్దరు కలిసి  పొదిలిలో చేసిన దొంగతనం ఒప్పుకోగా అతని వద్ద నుండి షేక్ కృపారావు మొత్తం 8 దొంగతనం కేసుల్లో నేరం చేసినట్లు ఒప్పుకోగా వడిషన వేణుగోపాల్ రెడ్డి వద్ద నుండి పొదిలిలో దొంగలించిన 24 గ్రాముల గల నల్లపూసల దండ, షేక్ తరుణ్ వద్ద నుండి 24 గ్రాములు గల ఒక బంగారు నాన్ తాడు స్వాధీన పరుచుకున్నారు. వీరితో పాటు ఆవుల బ్రహ్మయ్య వద్ద నుండి ఒక హోండా షైన్ మోటార్ సైకిల్ ను దర్యాప్తు నిమిత్తము స్వాధీన పరుచుకొన్నారు. పై కేసు లో షేక్ కృపారావు, టంగుటూరు, వినుకొండ, కందుకూరు, నెల్లూరు, బాపట్ల, తెనాలి మరియు అద్దంకి పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగ లించిన సొత్తు అయివున్నది.

నేర చరిత్ర :- 1) మహేది హుస్సేన్ ఇతను రావిపాటి జగదీష్ విశాఖపట్నం లో కొన్న గంజాయి తన వద్ద వుంచుకొని, జగదీష్ చెప్పినప్పుడు గంజాయి ఒంగోలుకు తీసుకొని వచ్చి ఇస్తూ వుంటాడు. ఇతని పై కశింకోట పోలీస్ స్టేషన్, విశాఖపట్నం రూరల్ జిల్లా నందు ఒక చోరి కేసు నమోదు అయి వున్నది.

2) షేక్ కృపారావు 2009 సం. నుండి ఒంటరిగా నడుచుకొంటూ వెళుతున్న మహిళా మెడలో నుండి బంగారు చైనులను దొంగాలించినాడు. సదరు కృపారావు పై 23 దొంగతనం కేసులు నమోదు అయినవి.

3) వడిషన వేణుగోపాల్ రెడ్డి, గతములు లో కప్పరాల తిప్ప కు చెందిన మాల్యాద్రి తో కలిసి అంధ్ర ప్రదేశ్ మరియు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో దొంతనములు చేసినారు, సదరు వేణుగోపాల్ రెడ్డి పై 15 చోరి కేసులు గలవు.

4) షేక్ తరుణ్, వేణుగోపాల్ రెడ్డి తో కలిసి దొంగతనము చేసినాడు. ఇతని పై రెండు కేసు లు నమోదు అయి వున్నవి.

చోరి కేసులలో రికవరీ చేసిన బంగారు వివరములు:

1) రెండు పేటల బంగారు చైను గురించి టంగుటూరు పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 200/2023 U/s 379 IPC  (షేక్ కృపారావు వద్ద నుండి)

2) బంగారు రెండు పేటల తాడు గురించి తెనాలి III టౌన్  పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 244/2024 U/s 304 BNS  (షేక్ కృపారావు వద్ద నుండి)

3) బంగారు నల్లపూసల దండ గురించి కందుకూరు టౌన్  పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 91/2024 U/s 304 (2) BNS   (షేక్ కృపారావు వద్ద నుండి)

***4) బంగారు బొందుదారం మోడల్ చైను మరియు గోపి మోడల్ చైను ల గురించి నెల్లూరు టౌన్ ని వేదాయపాలెం పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 284/2024 U/s 134, 307 BNS (షేక్ కృపారావు వద్ద నుండి)***

***5) బంగారు నాన్ తాడు గురించి వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 225/2024 U/s 134, 303 (2) BNS (షేక్ కృపారావు వద్ద నుండి).***

***6) బంగారు చైను గురించి బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 315/2024 U/s 304 BNS (షేక్ కృపారావు వద్ద నుండి),***

***7) బంగారు చైను గురించి తెనాలి I టౌన్ పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 206/2024 U/s 304 BNS (షేక్ కృపారావు వద్ద నుండి),***

***8) బంగారు చైను గురించి అద్దంకి పోలీస్ స్టేషన్ లో FIR నెంబర్ 301/2024 U/s 303 (2) BNS (షేక్ కృపారావు వద్ద నుండి)***

***9) ఒక బంగారు నల్ల పూసల దండ గురించి గురించి పొదిలి పోలీస్ స్టేషన్ Cr.No. 83/2024 U/s 457, 380 IPC (వడిషన వేణుగోపాల్ రెడ్డి వద్ద నుండి)***

***10) ఒక బంగారు నాన్ తాడు దండ గురించి పొదిలి పోలీస్ స్టేషన్ లో Cr.No. 83/2024 U/s 457, 380 IPC (షేక్ తరుణ్ వద్ద నుండి)***

***11) ఒక హోండ్ షైన్ మోటార్ సైకిల్ (ఆవుల బ్రహ్మయ్య వద్ద నుండి)***

**ప్రతిభ :ఈ కేసులోని ముద్దాయిలను పట్టుకోవటం మరియు చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవటంలో ప్రతిభ కనపరిచిన దర్శి డిఎస్పీ బి.లక్ష్మి నారాయణ, పొదిలి సీఐ టి. వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్సై వి.వేమన, పొదిలి హెడ్ కానిస్టేబుల్ లు కె.పూర్ణచంద్ర రావు, MD.షాకీర్, యస్.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ లు గౌతమ్ కుమార్,కోటేశ్వర రావు, వీరాజు, బాల మురళిలను ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించి, రివార్డ్స్ ను ప్రకటించారు.**



